## యాడికి పోలీస్ స్టేషన్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్



యాడికి, ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ జగదీష్ మరియు తాడపత్రి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమములో భాగంగా యాడికి సీఐ ఎం ఈరన్న తన సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రం చేస్తూ, స్టేషన్లో ఉన్న స్టేషనరీ మొదలైన వాటిని క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసుకున్నారు.

## శ్రీ చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు



యాడికి, ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని సంత మార్కెట్ నందు వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం నందు మాఘమాసం పురస్కరించుకొని శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ప్రత్యేక పూజ అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్




యాడికి, ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని కోనుప్పలపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మార్కే రామలక్ష్మమ్మ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రామలక్ష్మమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పట్టణాలు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఈ లక్ష్యంతోనే ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ నిర్వహిస్తోందని తెలిపారు. అనంతరం సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులతో కలిసి ఆరుబయట చెత్త వేయరాదని నినాదాలు చేస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు మార్కే రామాంజనేయులు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండండి




యాడికి, ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యాడికి సిఐ ఎం ఈరన్న తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ సమీపంలో సైబర్ సురక్ష అవేర్నెస్ ప్రోగ్రాం టామ్ టామ్ లో భాగంగా రెండు ఆటోలకు సైబర్ సురక్ష బ్యానర్లను కట్టి ప్రజలకు సైబర్ సురక్ష గురించి సీఐ ఈరన్న వివరిస్తూ ప్రజలు చాలామంది సైబర్ నేరాలకు గురవుతున్నారని, ఆధార్, పాన్ లేదా బ్యాంకు వివరాలకు సంబంధించిన ఓటీపీని ఎవరైనా ఫోన్లో అడిగితే చెప్పవద్దని, కొత్త వ్యక్తులు ఏమైనా ఆన్లైన్ లింకులు పంపితే వాటిని వెంటనే తొలగించాలని, సైబర్ నేరాల పట్ల ఎవరికైనా సమస్యలు ఏర్పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని మొదలైన వాటిపై ప్రజలకు వివరించారు, అన్ని గ్రామాలకు సైబర్ నేరాలపై మైకు ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తామని, కాబట్టి ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి వాటిని పాటించి సైబర్ నేరాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు

## తొండపాడు గ్రామంలో ఎద్దుల పోటీలను ప్రారంభించిన గుమ్మనూరు నారాయణ..



గుత్తి, ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ శ్రీ బొలికొండ రంగనాథ స్వామి రథోత్సవం సందర్భంగా గుత్తి మండలం తొండపాడు గ్రామంలో రాష్ట్ర సాధ్యి ఒంగోలు జాతి వృషభ రాజముల బాల ప్రదర్శన కార్యక్రమాన్ని గుమ్మనూరు నారాయణ గారు ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు....




## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన పట్టణ ఎస్ఐ గౌస్ బాషా



తాడిపత్రి, ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

తాడిపత్రి పట్టణంలో ఆటో డ్రైవర్లకు పట్టణ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గౌస్ బాషా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ సమీపంలో ఆటో డ్రైవర్లతో రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేకమైన అవగాహన సదస్సును నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల మరణాలు మరియు గాయాలను తగ్గించడంపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించడమే ఈ సదస్సు ముఖ్య లక్ష్యం. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, మద్యం సేవించి వాహనములు నడపకూడదని, ఆటోలో లౌడ్ స్పీకర్లు ఉపయోగించకూడదని, ఆటోలను ఎక్కడపడితే అక్కడ నిలపకూడదని డ్రైవర్లకు తెలిపారు. ట్రాఫిక్ నియమ నిబంధనలను అతిక్రమించిన వారికి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తాడపత్రి పట్టణ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గౌస్ బాషా ఆటో డ్రైవర్లకు తెలిపారు.

## యాడికిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం





యాడికి, ఫిబ్రవరి 15(అనంత ప్రభ)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని మండల అధికారులు శనివారం యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో, తహసిల్దార్, సచివాలయాల కార్యాలయాల వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ప్రతినెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ దివస్ గా జరుపుకోవాలన్నారు. అనంతరం మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు తదితరులు అందరూ కలిసి కార్యాలయ ఆవరణాన్ని శుభ్రపరిచి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీవో వీర్రాజు, ఈఓఆర్డి శశికళ, ఏవో నాగేశ్వర్ రెడ్డి, లక్ష్మేంద్ర, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి, అంగన్వాడి సిబ్బంది మహాలక్ష్మి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


## కూడేరులో "స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపీడీవో



కూడేరు, ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని శనివారం రోజున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఈఓఆర్డి , స్థానిక పంచాయతీ సెక్రెటరీ పారిశుద్ధ కార్మికులుతో కలిసి అందరూ స్వచ్ఛందంగా ,స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో పాల్గొని మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ర్యాలీని నిర్వహించి స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కులాయి స్వామి మాట్లాడుతూ మన ఇళ్లు, రోడ్లు, దుకాణాలు, కార్యాలయాలు అన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇందులో మహిళల భాగస్వామ్యం, ప్రాముఖ్యత ఎంతో ముఖ్యమైనదని ఆయన అన్నారు. అలాగే మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరు బయట చెత్త వేయరాదని వ్యర్థ పదార్థాలను తడి, పొడి చెత్త వేరుచేసే విధానాన్ని ప్రత్యక్షంగా ప్రజలకు అవగాహన కల్పించారు. పరిశుభ్రత అనేది చాలా ముఖ్యమని, దేవాలయాలలో, చర్చి, మసీదులలో చెత్త ఉండదని, అది పరిశుభ్రంగా ఉంటాయని, అలాగే మన ఇళ్లు, రోడ్లు, దుకాణాలు, కార్యాలయాలు అన్ని చోట్ల పరిశుభ్రత చర్యలు చేపట్టి శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. ఆరోగ్యంపరంగా మనమంతా పరిశుభ్రంగా ఉండడం ఎంతో ముఖ్యమైనదన్నారు. ఆరుబయట ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారాన్ని పడవేయకుండా పారిశుద్ధ కార్మికుల బండ్ల ద్వారా చెత్తను సంపద కేంద్రానికి తరలించి చెత్తను సంపదగా మార్చేందుకు ప్రభుత్వం క్లాత్ మిత్రులను ఏర్పాటు చేసిందని, అక్కడ ఎరువులను తయారు చేసి పొలాల్లో వేసుకోవచ్చన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఇంకుడుగుంత, సామూహిక ఇంకుడు గుంతలను కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో చెత్త వృధా కాకుండా సంపద తయారు చేసేలా చూడాలని ఆయన అన్నారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర"కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ నిర్వహించి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మీనుగ లలితమ్మ , ఎంపీడీవో కుళాయి స్వామి, ఈ ఓ ఆర్ డి రాధాకృష్ణ, పంచాయతీ సెక్రటరీ రమాదేవి, ఏపీవో తులసి ప్రసాద్ , పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత తోనే ఆరోగ్యం - హెడ్మాస్టర్ గొర్తి వెంకట్ పాల్తూరులో ఘనంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర



ఉరవకొండ , ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

పరిశుభ్రత తోనే ఆరోగ్యమని రాయలసీమ ప్రజాసమాఖ్య అధ్యక్షులు, పాల్తూరు మెయిన్ స్కూల్ హెడ్మాస్టర్ గొర్తి వెంకటస్వామి అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడో శనివారం పలు కార్యక్రమాలను చేపట్టడం స్ఫూర్తిదాయకమన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ సందర్భంగా భారీ మానవహారం నిర్మించాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతపై మహిళలు చొరవ చూపాలన్నారు. స్థానిక మహిళలతో కలిసి ర్యాలీలో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. మన ఇంటిని పరిశుభ్రంగా వుంచుకున్నట్టే పరిసరాల పరిశుభ్రతపై కూడా శ్రద్ధ చూపాలన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ సందర్భంగా శనివారం పాల్తూరు మెయిన్ స్కూల్ ప్రాంగణాన్ని హెడ్మాస్టర్ గొర్తి వెంకటస్వామి స్వయంగా పరిశుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతకు సంబంధించి విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పరిశుభ్రత కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీరోజు మన జీవితంలో స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని హెడ్మాస్టర్ గొర్తి వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

పాల్తూరు పాఠశాలలో స్వచ్ఛంధ్ర నిర్వహిస్తున్న దృశ్యంఉంది.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు..



గుత్తి, ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం గుత్తి మండల పరిధిలోని సేవాఘడ్ నందు పెద్ద ఎత్తున సంత్ సేవాలాల్ 286 వ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ మరియు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ మరియు గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రావడం చాలా సంతోషదాయకమైన ఈ ఉత్సవాలు కోసం ఎన్డియే ప్రభుత్వం 50 లక్షల రూపాయలు కేటాయించడం చాలా సంతోషదాయకమని గతంలో కూడా 2014 నుంచి 2019 వరకు సంత సేవాలాల్ ఉత్సవాల కోసం 25 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని తదానంతరం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 2019 నుంచి 2024 వరకు గత ప్రభుత్వం ఉత్సవాల కోసం ఎటువంటి డబ్బులు కేటాయించకుండా గిరిజనులను అవమాన పరచిందని ఎన్డీఏ ప్రభుత్వం గిరిజన కోసం ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందుకు ప్రతి ఒక్క బంజారా సోదరులు ఎన్డియే ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, గుంతకల్లు నియోజకవర్గం గిరిజన సోదరులు మరియు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## జెడ్పిహెచ్ ఎస్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్




శింగనమల, ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంఈఓ నరసింహ రాజు తెలియజేశారు. పాఠశాల ఆవరణం శుభ్రం చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,ఎంఆర్సీ సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది,జెడ్.పి. హెచ్.ఎస్ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి




శింగనమల, ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శింగనమల సీఐ కౌలుట్లయ్య ఆధ్వర్యంలో శింగనమల పోలీస్ స్టేషన్లో సైబర్ క్రైమ్ పై ఎస్సై విజయ్ కుమార్ అవగాహన కార్యక్రమం చేపట్టారు. సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి,ఈజీ మనీ ఆశ చూపి సైబర్ నేరగాళ్లు అకౌంట్లో ఉన్న డబ్బుల్ని స్వాహా చేస్తారు,

ప్రజలు సైబర్ నేరగాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహుని పల్లకి ఉత్సవం



ఉరవకొండ , ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం పెన్నహోబిలంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శనివారం శ్రీ లక్ష్మీనరసింహుని పల్లకి ఉత్సవం వైభవంగా జరిగింది, ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు, పర్యవేక్షణలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలోంచి ప్రధాన ఆలయం చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు, జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్ణాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ఆకు పూజలు, అభిషేకాలు, నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ లో స్వచ్ఛత కార్యక్రమం




ఉరవకొండ , ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

పట్టణం లో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ బాగంగా 3వ శనివారం ఉరవకొండ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ లో శనివారం స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారి ఎన్ వెంకటేశ్వర రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకురాలు ఎం మెహబూబి , సహాయ శిక్షణ అధికారులు సింగాడి దుర్గ ప్రసాద్, తిరుపతయ్య, రవి కుమార్, విజయ్ కుమార్, మురళీ కృష్ణ, శ్రీనివాసులు, రామాంజనేయులు, చంద్ర శేఖర్, శ్రీ రేఖ, శిక్షణార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస



అనంతపురం, ఫిబ్రవరి 15 (అనంత ప్రభ)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ %ఖూా% గారి ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించారు. ఏ.ఆర్ డీఎస్పీ నీలకంతేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏ.ఆర్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. పారలు, గుణపం చేతపట్టి పిచ్చి మొక్కలను తొలగించారు. చిన్న చిన్న గుంతలు పూడ్చారు. అనంతరం ...ఆంధ్రప్రదేశ్ ను పరిశుభ్రపరచడంలో సహాయ పడుతుందని నమ్ముతూ నేటి నుండి నాతోటి వారికి స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి ప్రయత్నం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు